ప్రతిష్ఠాత్మక సంస్థల్లో పీజీ

పోస్టు గ్రాడ్యుయేషన్ (పీజీ) చదువులకు దేశంలో కేంద్రీయ విశ్వవిద్యాలయాలు ముఖ్యమైనవి. ఈ సంస్థల్లో అవకాశం వచ్చినవారు మేటి భవిష్యత్తును సొంతం చేసుకోవచ్చు. బోధన, వసతి, సౌకర్యాలు.. అన్నీ ఇక్కడ మెరుగ్గా ఉంటాయి. ఒకే పరీక్షతో ఈ సంస్థల్లోని సీట్లకు పోటీ పడే అవకాశం వచ్చింది. కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్టు (సీయూఈటీ)లో మెరిస్తే దేశవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాల్లో చదువుకోవచ్చు. ఇటీవలే సీయూఈటీ పీజీ ప్రకటన వెలువడింది!

సీయూఈటీ పరీక్షలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నిర్వహిస్తుంది. ఇందులో సాధించిన స్కోరుతో కేంద్రీయ విశ్వవిద్యాలయాల తోపాటు కేంద్రం ఆధ్వర్యంలో నడుస్తోన్న విద్యాసంస్థలు, రాష్ట్రీయ విశ్వవిద్యాలయాలు, డీమ్డ్ యూనివర్సిటీలు, ప్రైవేటు విద్యా సంస్థల్లోనూ చదువుకోవచ్చు. ఫిజిక్స్, పొలిటికల్ సైన్స్... కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్... ఎకనామిక్స్, ఇంగ్లిష్... ఇలా విద్యార్థులు చేరాలనుకున్న విభాగంలో పరీక్ష రాసి, దేశవ్యాప్తంగా ఆ సబ్జెక్టులో ఉన్న సీట్లకు పోటీపడవచ్చు.

తెలుగు రాష్ట్రాల విద్యార్థులు తొలి ప్రాధాన్యమిచ్చే హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలోని పీజీ సీట్లన్నీ సీయూఈటీతోనే భర్తీ చేస్తారు. ఇంగ్లిష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ- హైదరాబాద్, సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ- విజయనగరం, ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ- అనంతపురంలో ప్రవేశానికి ఈ స్కోరే ప్రామాణికం. జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ- న్యూదిల్లీ, బెనారస్ హిందూ యూనివర్సిటీ- వారణాశి, పాండిచ్చేరి యూనివర్సిటీ, జామియా మిల్లియా ఇస్లామియా.. ఇలా జాతీయ స్థాయిలో పేరున్న సంస్థలన్నీ దాదాపు ఈ స్కోరుతోనే అవకాశం కల్పిస్తున్నాయి. సీయూఈటీ సన్నద్ధతతోనే రాష్ట్రీయ విశ్వవిద్యాలయాలు పీజీ ప్రవేశాలకు నిర్వహించే ఉమ్మడి పరీక్షను ఎదుర్కోవచ్చు.

విద్యార్హత

ఇప్పటికే డిగ్రీ పూర్తిచేసుకున్నవారు, ప్రస్తుతం చివరి ఏడాది కోర్సుల్లో ఉన్న విద్యార్థులు సీయూఈటీ పీజీకి దరఖాస్తు చేసుకోవచ్చు. పలు కోర్సులకు ఏదైనా డిగ్రీ సరిపోతుంది. మిగిలినవాటికి డిగ్రీలో సంబంధిత కోర్సు చదవడం తప్పనిసరి. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఎన్‌టీఏ వెబ్‌సైట్‌లోని బులిటెన్, ఎఫ్ఏక్యూస్ పూర్తిగా చదివి వివరాలు నింపాలి.

పరీక్ష ఇలా

పరీక్ష ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. మొత్తం 75 ప్రశ్నలు వస్తాయి. పరీక్ష వ్యవధి 105 నిమిషాలు. మూడు షిఫ్టుల్లో పరీక్ష జరుగుతుంది. ఉదయం 9 గంటల నుంచి 10:45, మధ్యాహ్నం 12:45 నుంచి 2:30, సాయంత్రం 4:30 నుంచి 6:15 వరకు నిర్వహిస్తారు. ప్రశ్నలు ఇంగ్లిష్, హిందీ మాధ్యమాల్లో ఉంటాయి. భాషలు, సాహిత్యం ప్రశ్నపత్రాలు సంబంధిత భాషలోనే వస్తాయి. ఎంటెక్, మరికొన్ని పరీక్షలు మాత్రం ఇంగ్లిష్‌లోనే నిర్వహిస్తారు. ప్రతి సరైన సమాధానానికి 4 మార్కులు. తప్పు జవాబుకు ఒక మార్కు తగ్గిస్తారు.

సన్నద్ధత

- సబ్జెక్టుల వారీ సిలబస్ వివరాలు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. శ్రద్ధగా గమనించాలి.
- సిలబస్‌లోని పాఠ్యాంశాలను డిగ్రీ పుస్తకాల నుంచి అధ్యయనం చేయాలి.
- మూడేళ్ల డిగ్రీ పాఠ్యపుస్తకాల్లోని ప్రాథమికాంశాలను ప్రాధాన్యంతో చదవాలి. అనువర్తనం, ముఖ్యాంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.
- పాఠ్యాంశాలు చదవడం పూర్తయిన తర్వాత పాత సీయూఈటీ ప్రశ్నపత్రాలను గమనించాలి. ప్రశ్నలు తీరు, పాఠ్యాంశాలకు లభిస్తోన్న ప్రాధాన్యం తెలుసుకోవాలి. సన్నద్ధతను అందుకు అనుగుణంగా మార్చుకోవాలి.
- గతంలో కేంద్రీయ విశ్వవిద్యాలయాలు పీజీ ప్రవేశానికి నిర్వహించిన ప్రశ్నపత్రాలు సీయూఈటీని ఎదుర్కోవడానికి ఉపయోగపడతాయి.
- సైన్స్, మాథ్స్ సబ్జెక్టుల్లో పరీక్షలు రాస్తున్న వారు ఐఐటీలు నిర్వహించే జామ్ పాత ప్రశ్నపత్రాలను అధ్యయనం చేయడం మేలు చేస్తుంది.
- పరీక్షకు ముందు కనీసం ఐదు మాక్ టెస్టులు రాసి, ఫలితాలు విశ్లేషించుకుని, సన్నద్ధత కొనసాగిస్తే మేటి సంస్థలో సీటు పొందవచ్చు.

ముఖ్య సమాచారం

ఆన్‌లైన్ దరఖాస్తులు: జనవరి 24 వరకు స్వీకరిస్తారు.
దరఖాస్తు ఫీజు: (రెండు టెస్ట్ పేపర్ల వరకు) జనరల్ అభ్యర్థులకు రూ.1200. ఓబీసీ - ఎన్‌సీఎల్/జనరల్-ఈడబ్ల్యూఎస్‌లకు రూ.1000, ఎస్సీ/ఎస్టీ/థర్డ్ జండర్‌లకు రూ.900, దివ్యాంగులైతే రూ.800. అదనపు టెస్ట్ పేపర్లు (ప్రతి పేపర్‌కు) జనరల్ అభ్యర్థులు రూ.600, మిగిలినవాళ్లు రూ.500 చెల్లించాలి. (దరఖాస్తు ఫీజుకు జనవరి 25 వరకు అవకాశం ఉంది)
పరీక్షలు: మార్చి 11 నుంచి 28 వరకు రోజూ 3 షిఫ్టుల్లో నిర్వహిస్తారు.
పరీక్ష కేంద్రాలు: రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ అన్ని ముఖ్య ప్రాంతాల నుంచీ పరీక్ష రాసుకోవచ్చు. ఏపీలో 29, తెలంగాణలో 11 ప్రాంతాల్లోని వివిధ కేంద్రాల్లో ఈ పరీక్షను నిర్వహిస్తున్నారు.
ఈ-అడ్మిట్ కార్డ్: అడ్మిట్‌కార్డ్‌ను ఎన్‌టీఏ వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలి. పరీక్ష కేంద్రం, తేదీ, షిఫ్ట్/టైమ్‌కు సంబంధించిన వివరాలన్నీ అందులో ఉంటాయి.
వెబ్‌సైట్: https://pgcuet.samarth.ac.in/

ఇవీ మార్పులు

గత ఏడాదితో పోలిస్తే ఈసారి పరీక్షలో చాలా మార్పులు చేశారు. ఇవన్నీ విద్యార్థులకు మేలు చేసేవే.

- ప్రశ్నల సంఖ్యను 100 నుంచి 75కి కుదించారు.
- పరీక్ష వ్యవధి పావు గంట తగ్గింది. (రెండు గంటల నుంచి గంటా ముప్పావు)
- గత పరీక్షల్లో.. జనరల్ ఇంగ్లిష్, జనరల్ అవేర్‌నెస్, మ్యాథ మెటికల్ ఆప్టిట్యూడ్, అనలిటికల్ స్కిల్స్‌ల్లోనూ ప్రశ్నలు వచ్చేవి. ఈసారి వాటిని తొలగించారు. ప్రశ్నలన్నీ దాదాపు పరీక్ష రాస్తున్న సబ్జెక్టు నుంచే వస్తాయి. మేనేజ్‌మెంట్ (ఎంబీఏ), అనుబంధ కోర్సులకు దరఖాస్తు చేసుకున్నవారికే జనరల్ ప్రశ్నపత్రం ఉంటుంది.
- రెండుకు బదులు మూడు షిఫ్టుల్లో పరీక్షలు ఉంటాయి.

ఇవీ కోర్సులు

ఎంఏ: తెలుగు, ఇంగ్లిష్, హిందీ, కన్నడ, ఉర్దూ, సంస్కృతం, బెంగాళీ, ఏన్షెంట్ ఇండియన్ హిస్టరీ కల్చర్ అండ్ ఆర్కియాలజీ, జాగ్రఫీ, స్టాటిస్టిక్స్, మ్యాథ్స్, హోం సైన్స్, లింగ్విస్టిక్స్, నేపాలీ, అరబిక్, ఫ్రెంచ్, జర్మన్, మరాఠీ, పర్షియన్, రష్యన్, చైనీస్, ఫిలాసఫీ, ఆర్ట్ హిస్టరీ, పాళీ, ఎడ్యుకేషన్, ఎకనామిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, సోషియాలజీ, సైకాలజీ, సోషల్ వర్క్, ఆంత్రొపాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, కాన్‌ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్ అండ్ డెవలప్‌మెంట్, ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ మేనేజ్‌మెంట్, సోషల్ ఎక్స్ క్లూజన్ అండ్ ఇన్‌క్లూజివ్ పాలసీ, ఎనర్జీ ఎకనామిక్స్, హెరిటేజ్ మేనేజ్‌మెంట్, మాస్ కమ్యూనికేషన్, మ్యూజియాలజీ.
ఎమ్మెస్సీ: ఫిజిక్స్, కెమిస్ట్రీ, జువాలజీ, బోటనీ, కంప్యూటర్ సైన్స్, జాగ్రఫీ, మ్యాథ్స్, స్టాటిస్టిక్స్, సైకాలజీ, హోం సైన్స్, బయో కెమిస్ట్రీ, టెక్ జియో ఫిజిక్స్, జియాలజీ, హెల్త్ స్టాటిస్టిక్స్, అగ్రికల్చర్, డైరీ టెక్నాలజీ, బయో ఇన్ఫర్మాటిక్స్, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, అప్లయిడ్ మైక్రో బయాలజీ, స్టాటిస్టిక్స్ అండ్ కంప్యూటింగ్, మ్యాథ్స్ అండ్ కంప్యూటింగ్, కంప్యూటేషనల్ సైన్స్ అండ్ అప్లికేషన్స్, ఫోరెన్సిక్ సైన్స్, అగ్రో ఫారెస్ట్రీ, సాయిల్ వాటర్ కన్జర్వేషన్, ఫుడ్ టెక్నాలజీ, ప్లాంట్ బయోటెక్నాలజీ, ఎన్విరాన్‌మెంటల్ టెక్నాలజీ.
ఎంఎఫ్ఏ: పెయింటింగ్, అప్లయిడ్ ఆర్ట్స్, ప్లాస్టిక్ ఆర్ట్స్, పోటరీ అండ్ సిరామిక్స్, టెక్స్‌టైల్ డిజైన్.
ఎంపీఏ: వోకల్ మ్యూజిక్, డ్యాన్స్.
ఎంబీఏ: ఫారిన్ ట్రేడ్, రిస్క్ అండ్ ఇన్సూరెన్స్, ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, అగ్రి బిజినెస్.
మాస్టర్ ఆఫ్ వొకేషన్: రిటైల్ అండ్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్, హాస్పిటాలిటీ అండ్ టూరిజం మేనేజ్‌మెంట్, ఫుడ్ ప్రాసెసింగ్ అండ్ మేనేజ్‌మెంట్, మెడికల్ లేబొరేటరీ అండ్ టెక్నాలజీ.

ఎంఎడ్, ఎంఎడ్ స్పెషల్ ఎడ్యుకేషన్, ఎంఎల్ఐఎస్సీ, మాన్యుస్క్రిప్టాలజీ అండ్ పాలియోగ్రఫీ, ఎంపీఈడీ, ఎల్ఎల్ఎం, ఎంసీఏ, ఎంకాం, టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్, కార్పొరేట్ కమ్యూనికేషన్ మేనేజ్‌మెంట్, పర్సనల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్, మాస్టర్ ఆఫ్ అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్.. ఇలా పీజీలో ఉండే అన్ని కోర్సులూ అందుబాటులో ఉన్నాయి. కొన్ని సంస్థలు ఎల్ఎల్ఎం, ఎంటెక్, ఎంఎడ్, ఎంఏ/ఎమ్మెస్సీ-బీఎడ్ కోర్సులూ అందిస్తున్నాయి.

సీయూఈటీలో సాధించిన స్కోరుతో ప్రవేశం పొందగోరే విశ్వవిద్యాలయానికి విడిగా దరఖాస్తు చేసుకోవాలి. కొన్ని కోర్సులను ఎంఏ/ఎమ్మెస్సీ రెండు డిగ్రీలతోనూ అందిస్తున్నారు.

నోటిఫికేషన్స్

ప్రభుత్వ ఉద్యోగాలు

ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో టీచింగ్ పోస్టులు

సికింద్రాబాద్ ఆర్కేపురంలోని ఆర్మీ పబ్లిక్ స్కూల్ 62 టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
పీజీటీ: 05 (కెమిస్ట్రీ, సైకాలజీ, కామర్స్, ఫైన్ ఆర్ట్స్, పీఈటీ)
టీజీటీ: 30 (హిందీ, మ్యాథ్స్, ఇంగ్లిష్, సోషల్ సైన్స్, సీఎస్, పీఈటీ, సంస్కృతం, డ్యాన్స్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, స్పెషల్ ఎడ్యుకేషన్, మ్యూజిక్)
పీఆర్‌టీ: 16 (అన్ని సబ్జెక్టులతో పాటు ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్, పీఈటీ, డ్యాన్స్, కౌన్సెలర్)
హెడ్ మిస్ట్రెస్: 02
ప్రీ ప్రైమరీ టీచర్లు: 09
అర్హత: సంబంధిత విభాగంలో ఇంటర్, డీఈడీ, డిగ్రీ, బీఈడీ, పీజీ, సీటీఈటీ/ టెట్.
వయసు: 55 ఏళ్లు మించకూడదు.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను 'ప్రిన్సిపల్, ఆర్మీ పబ్లిక్ స్కూల్, ఆర్కేపురం, సికింద్రాబాద్' చిరునామాకు పంపాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: 15-01-2023.
వెబ్‌సైట్: https://apsrkpuram.edu.in/

తితిదే కళాశాలల్లో డిగ్రీ/ జూనియర్ లెక్చరర్‌లు

తిరుపతిలోని తిరుమల తిరుపతి దేవస్థానాలు శాశ్వత ప్రాతిపదికన తితిదే డిగ్రీ కళాశాలలు/ ఓరియంటల్ కళాశాలల్లో డిగ్రీ లెక్చరర్లు, తితిదే జూనియర్ కళాశాలల్లో జూనియర్ లెక్చరర్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, హిందూ మత అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.
1. డిగ్రీ లెక్చరర్: 49 పోస్టులు
సబ్జెక్టుల వారీ ఖాళీలు: బోటనీ- 3, కెమిస్ట్రీ- 2, కామర్స్- 9, డెయిరీ సైన్స్- 1, ఎలక్ట్రానిక్స్- 1, ఇంగ్లిష్- 8, హిందీ- 2, హిస్టరీ- 1, హోమ్ సైన్స్- 4, ఫిజికల్ ఎడ్యుకేషన్- 2, ఫిజిక్స్- 2, పాపులేషన్ స్టడీస్- 1, సంస్కృతం- 1, సంస్కృత వ్యాకరణం- 1, స్టాటిస్టిక్స్- 4, తెలుగు- 3, జువాలజీ- 4.
అర్హత: కనీసం 55% మార్కులతో సంబంధిత సబ్జెక్టులో మాస్టర్స్ డిగ్రీ , నెట్/ స్లెట్ అర్హత.

2. జూనియర్ లెక్చరర్: 29 పోస్టులు
సబ్జెక్టుల వారీ ఖాళీలు: బోటనీ- 4, కెమిస్ట్రీ- 4, సివిక్స్- 4, కామర్స్- 2, ఇంగ్లిష్- 1, హిందీ- 1, హిస్టరీ- 4, మ్యాథమెటిక్స్- 2, ఫిజిక్స్- 2, తెలుగు- 3, జువాలజీ- 2.
అర్హత: కనీసం 55% మార్కులతో మాస్టర్స్ డిగ్రీ.
మొత్తం పోస్టుల సంఖ్య: 78.
వయసు: 01-07-2023 నాటికి 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు అయిదేళ్లు; దివ్యాంగులకు పదేళ్ల సడలింపు ఉంటుంది.
ఎంపిక: రాత పరీక్ష (కంప్యూటర్ ఆధారిత రిక్రూట్‌మెంట్ టెస్ట్) ఆధారంగా.
దరఖాస్తు రుసుము: ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్ మెన్ అభ్యర్థులకు రూ.250. ఇతరులకు రూ.370.
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం: 2024, ఫిబ్రవరి మొదటి వారం.
వెబ్‌సైట్: https://www.tirumala.org/

ప్రవేశాలు

ఉస్మానియాలో డిప్లొమాలు

ఉస్మానియా యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్, జర్మన్ విభాగం- 2023-24 విద్యా సంవత్సరానికి డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
ఫ్రెంచ్/ జర్మన్‌లో డిప్లొమా కోర్సులు(జూనియర్/ సీనియర్):
వ్యవధి నాలుగు నెలలు
అర్హత: జూనియర్ డిప్లొమాకు ఇంటర్మీడియట్, సీనియర్ డిప్లొమాకు జూనియర్ డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.200.
దరఖాస్తుకు చివరి తేదీ: 06-01-2024.
వెబ్‌సైట్: https://www.osmania.ac.in/

వాక్-ఇన్

అసోంలో సీనియర్ రెసిడెంట్ డాక్టర్‌లు

తేజ్‌పూర్ (అసోం)లోని ఎల్‌జీబీ రీజినల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ (ఎల్‌జీబీఆర్ఐఎంహెచ్)- 13 సీనియర్ రెసిడెంట్ డాక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
అర్హత: ఎంబీబీఎస్, పీజీ డిప్లొమా, సంబంధిత స్పెషాలిటీలో పీజీ డిగ్రీ.
విభాగాలు: సైకియాట్రీ, బయోకెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, పాథాలజీ, రేడియాలజీ, అనస్థీషియాలజీ.
వయసు: 45 సంవత్సరాలు మించకూడదు.
ఇంటర్వ్యూ తేదీ: 16-01-2024.
వేదిక: ఎల్‌జీబీ రీజినల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్, తేజ్‌పూర్ (అసోం).
వెబ్‌సైట్: https://lgbrimh.gov.in/

కొలువుల ఇంటర్వ్యూలు

వర్క్ ఫ్రమ్ హోమ్

కంటెంట్ రైటింగ్- హెచ్‌ఆర్

సంస్థ: కంటెంట్-వేల్
స్టైపెండ్: నెలకు రూ.10,000-12,000
దరఖాస్తు గడువు: జనవరి 11
అర్హతలు: రిసెర్చ్, యాక్యురసీ, క్రారిటీ, సైంటిఫిక్ రిగర్, కంటెంట్ మేనేజ్‌మెంట్, టైమ్‌లీ సబ్‌మిషన్, రైటింగ్ (రోజుకు 2000 పదాల వరకూ), ఏఐ-ఫ్రీ కంటెంట్ నైపుణ్యాలు
internshala.com/i/384fa6

కంటెంట్ డెవలప్‌మెంట్ (సోషల్ సైన్స్)

సంస్థ: హజ్‌టెన్
స్టైపెండ్: నెలకు రూ.5,000-15,000
దరఖాస్తు గడువు: జనవరి 11
అర్హతలు: కంటెంట్ క్రియేషన్, ప్రూఫ్‌రీడింగ్, ఇంగ్లిష్ రాయడం, టైమ్ మేనేజ్‌మెంట్ నైపుణ్యాలు
internshala.com/i/4fd050

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)

సంస్థ: స్కిల్‌ఎరీనా ఎడ్యుకేషన్ టెక్నాలజీస్
స్టైపెండ్: ఒకేసారి రూ.10,000 +ఇన్సెంటివ్స్
దరఖాస్తు గడువు: జనవరి 11
అర్హతలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఈమెయిల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, మార్కెటింగ్, సేల్స్, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
internshala.com/i/158ff7

సబ్జెక్ట్ మేటర్ ఎక్స్‌పర్ట్- ఫిజిక్స్

సంస్థ: ఇన్నోవలెన్స్ లెర్నింగ్ సిస్టమ్స్
స్టైపెండ్: నెలకు రూ.12,000
దరఖాస్తు గడువు: జనవరి 11
అర్హతలు: ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-వర్డ్ నైపుణ్యాలు
internshala.com/i/262364

బుద్ధా ఎడ్యుకేషన్ అసోసియేషన్ ఇన్‌కార్పొరేషన్

1. వీడియోగ్రఫీ
స్టైపెండ్: నెలకు రూ.12,000
దరఖాస్తు గడువు: జనవరి 11
అర్హతలు: వీడియో ఎడిటింగ్, వీడియో మేకింగ్ నైపుణ్యాలు
internshala.com/i/c9b182

2. మెకానికల్ ఇంజినీరింగ్
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: జనవరి 11
అర్హతలు: 3డీస్ మ్యాక్స్, ఆటోక్యాడ్, క్యాడ్ నైపుణ్యాలు
internshala.com/i/62d49e

3. ఫొటోగ్రఫీ
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జనవరి 11
అర్హతలు: అడోబ్ ఫొటోషాప్, ఫొటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, వీడియో మేకింగ్ నైపుణ్యాలు
internshala.com/i/3d1b1e

విదేశీ విద్యా? పోటీ పరీక్షలా?

విదేశాల్లో ఎంఎస్ చేయాలనుంది. పోటీ పరీక్షలు రాసి ప్రభుత్వోద్యోగం సంపాదించమంటున్నారు అమ్మానాన్నా. ఎటూ తేల్చుకోలేకపోతున్నా.
- రవితేజ

ఇంజినీరింగ్ అయ్యాక మనదేశంలోనే ఉద్యోగం చేయాలా? విదేశాల్లో ఎంఎస్ చేయాలా? అనే ప్రశ్న చాలామంది విద్యార్థులు, తల్లిదండ్రులు నిత్యం ఎదుర్కొనేదే! ముందుగా మీరు విదేశాలకు ఎందుకు వెళ్ళాలనుకొంటున్నారు అనే విషయంపై స్పష్టత అవసరం. చాలామంది మెరుగైన విద్య, ఉపాధి కావాలనో, డబ్బు, విలాసవంతమైన జీవితం కోసమనో, కుటుంబ ఆర్థిక అవసరాలు తీర్చడానికో, విదేశాల్లో స్థిరపడాలనే కల నెరవేర్చుకోవడం కోసమనో.. ఇలా వివిధ కారణాలు చెప్తుంటారు. పైన చెప్పినవాటిలో మీరు ఏ కారణంతో విదేశాలకు వెళ్లాలనుకొంటున్నారనే ప్రశ్నకు సమాధానం తెలుసుకోండి.

పిల్లల్ని విదేశాలకు పంపడం చాలామంది తల్లిదండ్రులు ఒక హోదాగా భావిస్తున్నారు. విదేశాలకు వెళ్లకుండా మనదేశంలోనే స్థిరపడాలనుకునే చాలామంది విద్యార్థులు, తల్లిదండ్రులు చెప్పే కారణాలు ఇలా ఉంటాయి: విదేశీ((విద్య ఖర్చుతో కూడుకున్నది, విదేశాల్లో కూడా ఉద్యోగాలకు పోటీ ఎక్కువగా ఉంది, ఇక్కడే ఉండి మన దేశాభివృద్ధికి తోడ్పడాలి, వృద్ధాప్యంలో తల్లిదండ్రులకు తోడుగా ఉండాలి, విలాసాలు, సౌకర్యాల విషయంలో మనదేశం కూడా విదేశాలతో పోటీ పడుతోంది, ప్రతిభ ఉంటే ఎక్కడైనా రాణించవచ్చు, దూరపు కొండలు నునుపు..ఇలా! ఇవి రెండూ కాకుండా కొంతమంది ఉన్నతవిద్య కోసం విదేశాలకు వెళ్లి, అక్కడ కొంత అనుభవం గడించి, వెనక్కి వచ్చి భారత్‌లో స్థిరపడటం కూడా గమనిస్తున్నాం. విదేశాలకు వెళ్ళడం, లేదా ఇక్కడే స్థిరపడటం అనేది మీ వ్యక్తిగత నిర్ణయం. విదేశీ విద్య కొంత ఆర్థికభారంతో కూడుకొంది కాబట్టి మీరు, మీ కుటుంబ సభ్యులూ కలిసి ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాల్సిన అంశమిది.

ప్రస్తుతం మనదేశంలో ప్రభుత్వ ఉద్యోగం పొందడం, గేట్‌లో మెరుగైన ర్యాంకు పొందడం అనేవి... విదేశాల్లో ఎంఎస్ సీటు తెచ్చుకోవడం కంటే కూడా ఎక్కువ కష్టంగా ఉన్నాయి. విదేశాల్లో చదువుతున్న చాలామంది ప్రస్తుత పరిస్థితుల్లో విదేశాల్లో ఉద్యోగాలు పొందడం కష్టంగా ఉంది కాబట్టి కొంతకాలం విదేశీ విద్య ఆలోచనల్ని పక్కనపెట్టడం మంచిదని సలహాలు ఇస్తున్నారు. విదేశాల్లో ఉద్యోగావకాశాలు తగ్గుతున్న ఈ సందర్భాల్లో కూడా చాలామంది విదేశీ విద్యపై మోజు పడుతూనే ఉన్నారు. మీకు ప్రతిభ, విషయ పరిజ్ఞానం, నైపుణ్యాలుంటే ఎక్కడైనా ఉద్యోగం పొందవచ్చు. డిగ్రీల ఆధారంగా మాత్రమే ఉద్యోగాలు పొందే రోజులు పోయాయి. మారుతున్న పరిస్థితుల్లో డిగ్రీతో పాటు ఉద్యోగానుభవం, వ్యక్తిత్వం, భావప్రకటనా సామర్థ్యం, సృజనాత్మకత, సమస్యా పరిష్కార నైపుణ్యాలు, ప్రోగ్రామింగ్, కోడింగ్, కృత్రిమ మేధపై అవగాహన లాంటివి మంచి ఉద్యోగం పొందడానికి దోహదపడుతున్నాయి. ఇవి దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకోండి.

- ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

వేగంగా ఎదిగేందుకు..

విజువల్ అనలిటిక్స్..

గత కొన్నేళ్లలో విజువల్ అనలిటిక్స్ సాధారణ గ్రాఫులు, చార్టుల స్థాయి నుంచి సమర్థమైన ఇంటరాక్టివ్ డాష్‌బోర్డ్స్, వర్చువల్ రియాలిటీ అనుభవంగా మారింది. ఈ టెక్నాలజీ మార్పుతో ప్రస్తుతం మనం అత్యధికంగా ఉన్న డేటాను సైతం రియల్‌టైమ్‌లో విజువలైజ్ చేయగలుగుతున్నాం. దీని ద్వారా విలువైన ఇన్‌సైట్స్ పొందగలుగుతున్నాం.

- డేటా విజువలైజేషన్‌కు, విజువల్ అనలిటిక్స్‌కు కచ్చితమైన తేడా ఉంది. మొదటిది మనకు ఏదైనా అంశం గురించి.. ఏమిటి అనే ప్రశ్నకు జవాబు మాత్రమే ఇవ్వగలదు, కానీ రెండోది అలా ఎందుకు జరుగుతుందో లోతుగా విశ్లేషించి చెప్పగలదు.

- తాజాగా ఇందులో జరిగిన ముఖ్యమైన మార్పు.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) అల్గారిదమ్స్ కలయిక. ఈ టెక్నాలజీ డేటాలో ఉన్న పాటర్న్స్, ట్రెండ్‌ను గుర్తుపట్టి మరింత కచ్చితమైన ఇన్‌సైట్స్ తయారుచేసేలా ప్రోత్సహిస్తుంది. ఏఐ సంబంధిత విజువల్ అనలిటిక్స్ డేటా విశ్లేషణను పూర్తిస్థాయిలో ఆటోమేట్ చేయడం వల్ల మరింత సులభంగా ఇన్‌సైట్స్ తీసుకోవడం కుదురుతుంది.

డేటాను మనం చూసే తీరు, అర్థం చేసుకునే విధానాన్ని విజువల్ అనలిటిక్స్ చాలా మార్చేసింది. క్లిష్టమైన సమాచారాన్ని సులభంగా అర్థం చేసుకునేలా సమర్పించే ఈ విధానం వివిధ వ్యాపార సంస్థల్లో ముఖ్యమైన అంశంగా మారిపోయింది. ఈ రంగానికి సంబంధించి టెక్నాలజీ అంతకంతకూ మారుతూ ఉండటం వల్ల ఎప్పటికప్పుడు అప్‌డేటెడ్‌గా ఉండటం అవసరం. ఇందులో అవకాశాలను పరిశీలిస్తే ..

ఏఆర్, వీఆర్ పెరుగుదల

ప్రస్తుతం ఆగ్‌మెంటెడ్, వర్చువల్ రియాలిటీ అనేవి కేవలం గేమింగ్, ఎంటర్‌టైన్‌మెంట్ పరిశ్రమకే పరిమితం కాలేదు. ఈ ముఖ్యమైన టెక్నాలజీలను ప్రస్తుతం విజువల్ అనలిటిక్స్‌లో ఇంటరాక్టివ్, ఎంగేజింగ్ అనుభూతిని కలిగించేందుకు ఉపయోగిస్తున్నారు. ఏఆర్, వీఆర్ సాయంతో వినియోగదారుడు డేటాను త్రీడీ స్పేస్‌లో చూడగలుగుతాడు. దీనివల్ల సమాచారానికి సంబంధించిన క్లిష్టమైన అంశాల గురించి సైతం లోతైన అవగాహన ఏర్పడుతుంది.

నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్

ఎన్ఎల్‌పీ - నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్.. విజువల్ అనలిటిక్స్ భవిష్యత్తును రూపుదిద్దుతున్న మరో ముఖ్యమైన అంశం. దీని ద్వారా వినియోగదారులు విజువలైజేషన్‌తో నేచురల్ లాంగ్వేజ్ కమాండ్స్, క్వెరీలతో సంభాషించవచ్చు. దీనివల్ల ఎటువంటి ప్రోగ్రామింగ్ కానీ, క్లిష్టమైన క్వెరీ తయారీ కానీ అవసరం పడదు. ప్రక్రియ సులభమవుతుంది.

- తద్వారా అంతగా అవగాహన లేని వినియోగదారులు కూడా సులభంగా విజువల్ అనలిటిక్స్‌ను ఉపయోగించుకునే వీలుంటుంది.



సహకార పద్ధతిలో..

ప్రస్తుత సహకారం విజువల్ అనలిటిక్స్‌లో మరో ముఖ్యమైన అంశంగా మారుతోంది. విజువలైజేషన్స్‌ను రియల్ టైమ్‌లో షేర్, కొలాబరేట్ చేసుకునే పద్ధతి వల్ల బృందాలు కలిసి పనిచేయవచ్చు, ఇన్‌సైట్స్ పంచుకోవడంతోపాటు డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకోవచ్చు. ఈ పద్ధతిలో ఒకేసారి అధిక సంఖ్యలో వినియోగదారులు విజువలైజేషన్స్‌ను ఉపయోగించుకోవచ్చు. దీని ద్వారా వారు మరింత సమర్థంగా పనిచేసే వీలు కలుగుతుంది.

- ప్రస్తుతం తప్పనిసరి అవసరంగా మారిన మొబైల్స్ వినియోగం వల్ల యూజర్ ఫ్రెండ్లీగా